వరప్రదాయిని..

- నాగర్‌కర్నూల్ జిల్లాలో సిరుల పంటలు
- జిల్లను మాగాణుల్లా మార్చిన ప్రాజెక్టు
- ఎండాకాలంలోనూ నిండుగా చెరువులు
- 4 లక్షల ఎకరాల్లో కృష్ణమ్మ పరుగులు
- ఏడాదికి రెండు పంటల సాగు
- పాలమూరు ప్రాజెక్టు పూర్తయితే మరో కోనసీమగా జిల్లా ..

ఎంజీకేఎల్ఐ గుడిపల్లి రిజర్వాయర్, కాల్వలు



రిజర్వాయర్ల సామర్థ్యం	
రిజర్వాయర్ పేరు	నీటి సామర్థ్యం(టీఎంసీ)
ఎల్మూరు	0.35
సింగోటం	0.55
జొన్నల బొడుగు	2.14
గుడిపల్లి	0.96

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 19(నమస్తే తెలంగాణ) : కంద నూలు.. గతంలో కరువు కాటకాలకు కేరాఫ్ అడ్రస్.. గ్రా మాల్లో ఒక్క పూట తిండికి నోచుకోని పేదలు వేలల్లో.. ఉద్యోగాల కోసం పొరుగు రాష్ట్రాలకు వలసలు వెళ్లే దుస్థితి. ఇలాంటి పరిస్థితుల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాకు వరప్రదాయినిగా మారింది కల్వకుర్తి ఎత్తిపోతల పథకం. ఈ పథకం ద్వారా ఎల్మూరు రిజర్వాయర్ నుంచి ఏర్పాటు చేసిన ఎంజీకేఎల్ఐ గుడిపల్లి రిజర్వాయర్ వరకు 4.20 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతున్నది. ఈ ప్రాజెక్టు ద్వారా ఏడాదికి రెండు పంటలు పండుతున్నాయి. ఫలితంగా ఈ ప్రాంతం సిరులు పండిస్తున్నది. ఒకప్పుడు ఎండిన బీళ్లు.. ఇప్పుడు పచ్చని పంట పొలాలతో కళకళలాడుతున్నాయి. ఎండాకాలంలోనూ నిండుగా చెరువులు, కుంటలు దర్శనమిస్తున్నాయి. ఈ ప్రాజెక్టు ఆయకట్టులో ఉన్న 4 లక్షల ఎకరాల్లో కృష్ణమ్మ పరుగులు పెడుతున్నది